RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి , సంపుటి :02, సంచిక : 75 ఎడిటర్ : ఎడిటర్ : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు : 12, ఆదివారం, 16 ఆగస్టు-2026, వెల : 5/-

## గోల్కొండ కోటలో త్రివర్ణపతాకం రెపరెప



- తొలిసారి పూర్తిస్థాయి వందేమాతర గీతాలాపన

హైదరాబాద్,ఆగస్ట్15 : గోల్కొండ కోటలో 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోల్కొండ కోటపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందానాన్ని స్వీకరించారు. ఇక, గోల్కొండ కోటపై తొలిసారిగా 'వందే మాతరం' గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కోట ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. 80వ స్వాత ంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య వేడుకలు ప్రజల్లో నూతన ఉత్సాహం, చైతన్యం నింపాలన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి కొత్త ఊపునివ్వాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించు కోవాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశభక్తి, పరస్పర గౌరవం పెంపొందించాలని అన్నారు. అసమానతలు లేని శాంతియుత, సౌభ్రాతృత్వ భారతదేశాన్ని నిర్మించాలని తెలిపారు. సమరయోధుల త్యాగాలకు అదే నిజమైన నివాళి అని సీఎం వ్యాఖ్యానించారు. సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోవాలని ఆకాంక్షించారు. నవ భారత నిర్మాణంలో ప్రతి పౌరుడు కర్తవ్యనిష్టతో ముందుకు సాగాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు

- సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది
- 31 నెలల కృషి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి
- తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటదన్న నమ్మకం
- అధికారంలోకి రాగానే 2లక్షల రుణామఫీ చేపట్టాం
- గోల్కొండలో జెండా ఎగరేసిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్15 : తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు.సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు పూర్తి చేసి నీరందిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందజేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ఉన్నామని చెప్పుకొచ్చారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,2 విడతల్లో 5.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు నిర్మించి అందించనున్నామని తెలియజేశారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన జరిగిందని.. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేర్చిందని తెలిపారు. కొత్తగా 2.50లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలో బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యా సూచీలో 21 నుంచి 14వ స్థానానికి తెలంగాణ చేరిందని రేవంత్ తెలిపారు. నియోజకర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, 100కు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మించే యోచనలో ఉన్నామని చెప్పారు. అక్రమాలు జరగకుండా ఉఉఖాఅని ప్రక్షాళన చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఇప్పటికే ఉస్మానియా కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉంది. 8 కొత్త మెడికల్ కాలేజీలకు భవనాలు నిర్మిస్తున్నాం. విద్యా సూచీలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ 14కు చేరుకుంది. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాం.

## పేదల పెన్నిధి మా సర్కార్



### స్మార్ట్ కార్డుల పంపిణీలో మంత్రి పొంగులేటి

హనుమకొండ,ఆగస్ట్15 : పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొ న్నారు. అనంతరం ఎంపీ డాక్టర్ కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి లతో కలిసి లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రేషన్ కార్డు అనేది కేవలం ఒక గుర్తింపు పత్రం కాదని, పేద కుటుంబాలకు ఆహార భద్రతతోపాటు అనేక సంక్షేమ పథకాలకు ఆధారమని పేర్కొన్నారు.

## భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం





- అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం
- సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం
- యువత ఓ గంట సమయం కేటాయిస్తే చాలు
- జనగణనలో ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి
- దానితోనే దేశ అభిశృద్ధి ప్రణాళికలు రచించగలం
- ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు
- ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజధాని దిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. దిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరి త్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు. అనంతరం జాతీయ గీతం'జనగణ మన'ను ఆలపించారు. ఆ సమ యం లోవాయుసేన పూలవర్షం కురిపించింది. ఒక హెలి కాప్టర్‌జాతీయ పతాకాన్ని.. మరొకటి 'వందే మాతరం' అని రాసి ఉన్న జెండాను మోసుకెళ్లాయి.

## సంగారెడ్డి సభలో రేవంత్ అబద్ధాల ప్రచారం

- కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్న పెద్దమనిషి
- మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్ రావు



సిద్ధిపేట,ఆగస్ట్15 : గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, సిద్ధిపే ఎట ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండిం చారు. సంగారెడ్డిలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్ర మంలో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. దేశంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజు నా చిల్లర మాటలు మాట్లాడిన ముఖ్య మంత్రి మరొకరు ఉండరని విమర్శిం చారు. సిద్ధిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహిం చారు. సీఎం రేవంత్ రెడ్డి సాయం త్రం 4:20 గంటలకు ప్రసంగం ప్రారంభించి 420 మాటలు మాట్లాడా రని మండిపడ్డారు. ఆయన తన ప్రసంగంలో ఉమ్మడి మెదక్ జిల్లా గురించి ఒక్క మాటా మాట్లాడలేదని ధ్వజమెత్తారు. రేవంత్ చేతకానితనం వల్లే సింగూరు ఖాళీ అయిందని ఆరోపించారు. కామారెడ్డి జిల్లాకు మంచినీళ్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి బాగుపడాలని గత ప్రభుత్వం సంగమే శ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రారం భిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మూలన పడేసిందని నిప్పులు చెరిగారు. జహీరాబాద్‌లో బసవేశ్వర విగ్రహం ప్రారంభించి ఏడాది అయిందని, ఆ రోజు ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలయ్యాయా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లాలో ఈ మూడేళ్లలో ఒక్క రోడ్డు అయినా వేశారా? అని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షలకు పైగా రేషన్ కార్డులు ఇచ్చారని అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని, కానీ నేడు సంగారెడ్డిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని చెబుతున్నా రని ఆగ్రహించారు. నిస్సిగ్గుగా అబద్దా లు మాట్లాడే రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. బీఆర్ ఎస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే రేవంత్ నియామక పత్రాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఎంపీ రాహుల్ గాంధీని పిలిచి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, మాట తప్పినందుకు నిరుద్యోగులకు రేవంత్ క్షమాపణలు చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. గన్‌మెన్లు లేకుండా అశోక్ నగర్‌కు వస్తావా? అంటూ ఈ సందర్భంగా మాజీ మంత్రి సవాల్ విసిరారు. మరోవైపు, రెండేళ్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎప్పుడూ ఇస్తారో చెప్పాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని ఆ కాలేజీలు, విద్యార్థుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు. విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారని మండిపడ్డారు. అలాగే, రైతుల గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు. కేసీఆర్ హయాంలో వరుసగా మూడేళ్లలో రూ.14,656 కోట్లు, రూ.14,721 కోట్లు, రూ.14,721 కోట్లు చొప్పున రైతు బంధు ఇచ్చారని పేర్కొన్నారు. 2024-25లో రేవంత్ ఇచ్చింది రూ.5,057 కోట్లేనని మండిపడ్డారు. 2025-26లో రూ.11 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన దానికంటే రూ.15 వేల కోట్లు రేవంత్ తక్కువ ఇచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సొంత ఊరికి వెళ్లి రుణమాఫీ అయ్యిందో, లేదో అక్కడి రైతులను అడగాలన్నారు. ఆ రైతులు రుణమాఫీ అయ్యిందని చెబితే తాను రాజీనామా చేస్తానని, అవ్వలేదని చెబితే రేవంత్ రెడ్డి రాజీ మానా చేస్తారా? అని సవాల్ చేశారు.

## ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

- అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటి సిఎం భట్టి



ఖమ్మం,ఆగస్ట్15 : తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సం క్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు కార్డులు అందజేశారు.

నేటి శుభోదయ
ఆదివారం 16, ఆగస్టు -2026

# 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





ఖమ్మం, నేటి శుభోదయ:
రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించే ప్రజాస్వామ్య పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, మహనీయుల త్యాగాల స్ఫూర్తితో 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం పెరేడ్ మైదానంలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు జమలాపురం కేశవ రావు, అయితం వెంకటేశ్వర్లు, కొత్త జనార్దన్ రావు, లచ్చమ్మ, జైనాబి, షోయబుల్లా ఖాన్ త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమగ్ర నివేదికను ఆయన వెల్లడించారు.వ్యవసాయం, రైతు సంక్షేమం,రైతు భరోసా: 3,41,913 మంది రైతులకు రూ. 427.97 కోట్లు జమ. రుణమాఫీ: 1,31,760 మంది రైతులకు రూ. 912.10 కోట్లు విడుదల. రైతు బీమా 803 బాధిత కుటుంబాలకు రూ. 40.15 కోట్ల ఆర్థిక సాయం. మొక్కజొన్న కొనుగోలు 44,568 మంది రైతుల నుండి రూ. 681.49 కోట్ల విలువైన 2,83,956 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరకు సేకరణ. 129 రైతు వేదికల ద్వారా ప్రకృతి వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటలపై నిరంతర శిక్షణ. విద్య, మానవ వనరుల అభివృద్ధి మెకనైజ్డ్ కిచెన్లు, ఉచిత అల్పాహారం గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లోని 27 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించేందుకు సెంట్రలైజ్డ్ మెకనైజ్డ్ కిచెన్ వ్యవస్థ మరియు బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు. సాంకేతిక విద్య, వైరా(ఏన్కూర్), సత్తుపల్లి (తల్లాడ), పాలేరు (తిరుమలాయపాలెం), మధిర (సిరిపురం) నియోజకవర్గాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటిసి) ఏర్పాటు. వైద్యం, ఆరోగ్యం ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ. 23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ భవనం పూర్తి; క్యాథ్ ల్యాబ్, సిటి స్కాన్, 2డి ఈసిహెచ్ఓ సదుపాయాలు అందుబాటులోకి. వైరా (రూ. 37.50 కోట్లు), కూసుమంచి (రూ. 45.50 కోట్లు) లలో 100 పడకల ఏరియా ఆసుపత్రుల నిర్మాణ పనులు వేగవంతం. తిరుమలాయపాలెం, వైరా, కల్లూరు, పెనుబల్లి, నేలకొండపల్లి ఆసుపత్రుల్లో నూతన డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు. నీటిపారుదల, మౌలిక వసతులు సీతారామ ఎత్తిపోతల పథకం పాలేరు లింక్ కాలువ ద్వారా 1,38,790 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు.వరద నివారణ ఖమ్మం నగరంలో మున్నేరు వరదల నియంత్రణకు రూ. 525.36 కోట్లతో రక్షణ గోడ నిర్మాణం. రహదారుల అభివృద్ధి: రూ. 1,583 కోట్లతో కోదాడ--ఖమ్మం ఎన్ హెచ్ -365 ఏ నాలుగు వరుసల రహదారి 100 శాతం పూర్తి. రూ. 180 కోట్లతో మున్నేరు తీగల వంతెన నిర్మాణం.మహిళా సాధికారత, ఉచిత రవాణా, మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సుల్లో జిల్లా వ్యాప్తంగా 6.14 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేసిన మహిళలు రూ. 326.73 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వమే భరించింది. ఇందిరా మహిళా డెయిరీ, మధిర నియోజకవర్గంలో 2 కోట్ల వ్యయంతో పైలట్ ప్రాజెక్ట్ కింద మహిళలకు సబ్సిడీపై పాడి గేదెల పంపిణీ. ఇందిరమ్మ ఇండ్లు, తొలి విడతలో 16,243 ఇళ్లకుగాను 10,396 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు రూ. 454.97 కోట్లు అందజేత. రెండవ విడతలో మరో 10,400 గృహాలు మంజూరు.విద్యుత్, పునరుత్పాదక ఇంధనం, గృహజ్యోతి 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే 2,49,454 కుటుంబాలకు రూ. 257.22 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్. మోడల్ సోలార్ గ్రామాలు, బోనకల్ మండలంతో సహా పలు గ్రామాలలో రూ. 16.04 కోట్లతో సోలార్ విద్యుత్ అభివృద్ధి పనులు. 379 ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు.పర్యాటక రంగం, భూ రీ-సర్వే ఖమ్మం ఖిల్లాపై రూ. 15 కోట్లతో రోప్‌వే ప్రాజెక్ట్, పాలేరు సరస్సుకు రూ. 5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి రూ. 2.50 కోట్లు మంజూరు. భూ రికార్డుల రీ-సర్వే: 96 సంవత్సరాల తర్వాత తెలంగాణ సర్వే, సరిహద్దుల చట్టం-1923 ప్రకారం కాకరవాయి, బేతుపల్లి, భాగవత్‌వీడు గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియ ప్రారంభం.

# భావి భారతానికి జర్నలిస్టులు మార్గదర్శకంగా నిలవాలి

- నాటి అమరవీరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్
- స్వేచ్ఛ, సమానత్వం కలిగిన లౌకిక స్వతంత్ర భారతంలో జర్నలిస్టుల పాత్ర అమోఘం



ఖమ్మం, నేటి శుభోదయ :
80 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్‌క్లబ్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు అధ్యక్షతన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జర్నలిస్టులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలంగా భారతదేశంలో నేటి సమాజం స్వేచ్ఛగా, సమానత్వంతో జీవిస్తున్నామ న్నారు. రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ లౌకిక భావిభారతానికి జర్నలిస్టులు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. జర్నలిస్టుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా టిడబ్ల్యూజేఎఫ్ పాటుపడుతుందని అన్నారు. కానీ ప్రస్తుత సమాజంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. దేశంలో స్వేచ్ఛ హరింపు తీవ్రతరం కావడంతో జెన్.జీ ఉద్యమాలు తలెత్తుతున్నాయని తెలి పారు. ఈ స్ఫూర్తితో పత్రికా స్వేచ్ఛ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి,జిల్లాఉపాధ్యక్షులు ధ్రువ సాగర్, టిబిజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీఎస్ చక్ర వర్తి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, నలుబోలా మధుశ్రీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి మేకపోతుల ఉప్పలయ్య, నగర కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు వీసా రపు అంజయ్య, అర్షద్, యూసుఫ్, కొమిరే నాగేశ్వరరావు, శరత్, పవన్ కుమార్, షకీల్, వీరారెడ్డి, కిరణ్, గోపి, తిరుపతిరావు, భవాని, బ్రహ్మం, నాగార్జున, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసగాని ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు



ఖమ్మం, నేటి శుభోదయ:
80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వైరా ఏరియా హాస్పిటల్ లో హాస్పిటల్ సూపరింటెండెంట్, డిసిహెచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ జాతీయ జెండా ఎగురవేశారు. హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ మాధురి తో పాటు ఇతర విభాగాల డాక్టర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్ సునీత, ఫార్మసీ ఆఫీసర్లు కొత్తపల్లి కృష్ణారావు, అనితా రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ లు ఫిరంగి శ్రీనివాస రావు, కాటమ్ వెంకటేశ్వర్లు, ఎం డి ఆఖిబ్, హెల్త్ సూపర్వైజర్ వీరమణి తదితరులు పాల్గొని జెండా వందనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయుష్ ఫార్మసీ ఆఫీసర్ కొత్తపల్లి కృష్ణారావు కు అంతర్జాతీయ స్థాయిలో సాహితీ సభలలో పాల్గొన్న సందర్భంగా డిసిహెచ్ ఎస్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ప్రశంసా పత్రం తో కృష్ణా రావు ను సన్మానించారు.డాక్టర్ కేసాగాని రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధులు త్యాగాలను చేసి మనకు స్వేచ్ఛా వాయువులను అందించారు. అనీ ఈ స్వేచ్ఛ ను మనం విచ్చలవిడి చేయకుండా ఎవరి విధిని వారు జాగ్రత్తగా నిర్వహించాలని సందేశం అందజేశారు.ఈ సందర్భంగా ఆయుష్ శాఖ ఫార్మసీ ఆఫీసర్ కొత్తపల్లి కృష్ణారావు ను హోమియో డాక్టర్ జెట్టి శిల్ప, వైరా ఏరియా హాస్పిటల్ సిబ్బంది అభినందించారు.




# అమరవీరుల త్యాగాల వల్లనే భారత్ కు స్వాతంత్ర్యం

విజ్ఞాన్‌లో భారత స్వాతంత్ర్య ఉద్యమం పై సదస్సు

ఖమ్మం, నేటి శుభోదయ :
భారత స్వాతంత్ర్య సంగ్రామం ప్రపంచ చరిత్రలోనే విశిష్టమైనదని, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్వి సూర్యనారాయణ పేర్కొన్నారు. శనివారం విజ్ఞాన్ విద్యాలయంలో 'భారత స్వాతంత్ర ఉద్యమం' అను అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ అనేక త్యాగాలు, పద్ధతులు, విప్లవ పోరాటాల కలయిక వల్లనే మన స్వాతంత్ర్య స్వప్నం సాకారమైందని అన్నారు. బ్రిటిష్ వారి విధానాలు శోషణకు వ్యతిరేకంగా దేశంలో అక్కడక్కడ నిరసనలు వ్యక్తమైనప్పటికీ 1857 లో జరిగిన సిపాయిల తిరుగుబాటు బ్రిటిష్ వారి పునాదులను మొదటిసారి కదిలించివేసిందని, దీన్నే మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామం అంటారనే గుర్తు చేశారు.




1885లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆవిర్భవించడంతో స్వాతంత్ర పోరాటానికి ఒక రాజకీయ స్వరూపం, దిశా నిర్దేశం లభించిందని అన్నారు. 1920లో సహాయ నిరాకరణ ఉద్యమం, 1930లో శాసనోల్లంఘన ఉద్యమం, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం వల్ల దేశమంతటా బ్రిటిష్ వారిపట్ల తీవ్ర వ్యతిరేకత పెల్లుబుకిందని ఆయన అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 'ఆజాద్ హింద్ ఫౌజ్' స్థాపించి సైనిక పోరాటం ద్వారా బ్రిటిష్ వారిపై దండయాత్ర చేశారని సూర్యనారాయణ వివరించారు. ఈ సమావే శంలో పాల్గొన్న విజ్ఞాన్ విద్యాలయం ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ లాలా లజపతిరాయ్ మరణం, జలియన్వాలాబాగ్ మారణకాండ లాంటి సంఘటనలు స్వాతంత్రోద్యమ జ్వాలలకు ఆజ్యంపోసాయని పేర్కొంటూ ప్రపంచవ్యాప్తంగా మారిన అప్పటి రాజకీయ పరిస్థితులు, బలహీనపడ్డ బ్రిటిష్ సామ్రాజవాదం, అక్కడి ప్రభుత్వమార్పిడి, రెండోప్రపంచ యుద్ధానంతర పరిస్థితులు, దేశప్రజల స్వాతంత్ర పోరాటం తదితర కారణాలవల్ల 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని పేర్కొన్నారు. ఎన్నోత్యాగాల ఫలితంగా ఏర్పడ్డ స్వాతంత్ర్య ఫలాలను దేశ ప్రజలందరూ సమానంగా ఆస్వాదించాలని కోరుకుంటూ స్వాతంత్ర్య పోరాటస్ఫూర్తిని ఎప్పటికీ కొనసాగించాలని పేర్కొన్నారు.

# 44 వ డివిజన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





ఖమ్మం, నేటి శుభోదయ :
ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లెనిన్ నగర్ లో గల ప్రైమరీ స్కూల్లో, శ్రీరామ్ నగర్ లోని రైతు బజార్ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం44వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ ఆధ్వ ర్యం లో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె జాతీయ జెండా ను ఎగర వేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర, డివిజన్ ప్రజలకుశుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు నవజీవన్ పాఠశాల విద్యార్థులు అన్వికభాను ఎంపిక

- అభినందించిన కరెస్పాండెంట్ పాపిరెడ్డి



షాబాద్ ఆగస్ట్ 15 నేటి శుభోదయ
రంగా రెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని నవజీవన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అన్విక అండర్ 19(2వ తరగతి), భాను అండర్ 18(3వ తరగతి) జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవలే నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు తమ అర్హతను సాధించారు అక్టోబర్ నెలలో మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్ స్టేడియంలో జరగనున్న జాతీయ స్థాయి టైక్వండో పోటీలలో వీరు పాల్గొనను న్నారు. విద్యార్థులు జాతీ య పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరెస్పాండెంట్ పాపిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు అన్విక, భానులను, వారి వెనుక ఉండి శిక్షణ అందించిన టైక్వాండో మాస్టర్ విఘ్నేష్ గారిని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినం దించారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ పాపిరెడ్డి మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించడం ఎంతో గర్వకారణమని, ఉజ్జయినిలో జరిగే జాతీయ పోటీలలోనూ ప్రతిభ చూపి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేయాలి

- రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్ : నేటి శుభోదయ
రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో శనివారం 80భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాసరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి అధికారి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేయాల న్నారు.వచ్చే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నాటికి రాజేంద్రనగర్ జోన్ పేరు ను గ్రేటర్ లోనే ముం దంజలో ఉండేలా చూడాలన్నారు.ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చాల న్నారు. అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ, ప్రజల కు సేవ చేసే అవకా శాన్ని దేవుడు మనకు ఇచ్చారని, ఆ బాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చాలన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యలుంటే అధికారులకే చెడ్డ పేరు వస్తుందని, అందుకే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లు పాపయ్య, అరుణ కుమారి, షఫీఉల్లా, ఎస్ఈ నరేందర్ గౌడ్, ఈ ఈ వెంకట శేషయ్య, రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సౌమ్య రెడ్డి తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

ోజాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వి.జగదీశ్వర్ గౌడ్ ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ..
దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవాన్ని ప్రతిబింబించేలా మియాపూర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో మియాపూర్ మెయిన్ రోడ్డు టాకీ టౌన్ కూడలి వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీ.పి.సి.సి. జనరల్ సెక్రటరీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, స్వాతం త్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈసందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిం చారు.రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబించిన ప్రత్యేక ఫ్లెక్స్ఈ వేడుకల్లో యలమంచి ఉదయ్ కిరణ్ ఫ్లెక్స్ టీమ్ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సృజనాత్మక ఫ్లెక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సమానత్వం, సామాజిక న్యాయం, దేశభక్తి భావనలను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ ప్రదర్శనపై పలువురు అభినం దనలు వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ ప్రాధాన్యతను ప్రత్యేకంగా చాటిచెప్పేలా ఈ సృజనాత్మక ఆలోచన నిలిచింది.ఈకార్యక్రమంలో ఆలపాటి శివాజీ, బాబ్జీ, కావూరి ప్రసాద్, యాదగిరి, గౌస్, గిరి, రవీందర్ రెడ్డి, రాంచందర్, రవి కుమార్, నరేందర్ మన్నె, విజయ్, రాజన్, గణేష్, అమరేందర్, రాంబాబు, నాని, నాయుడు, శ్రీరామ్, కామినేని వాసు, రామకృష్ణ, నవీన్, కార్తీక్, సుబ్బు, వంశీ, ప్రవీణ్, రత్నాచారి, రాధాకృష్ణ, నాగసాయి, శివ, రాజేష్, సతీష్ రెడ్డి, తాహిర్, సందీప్, గోపి, సాయి, గురువులు, రాహుల్, శ్రీనివాసు, వెంకటేశ్వర రావు, సీనియర్ సిటిజన్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, విద్యార్థులు, జి హెచ్ ఎం సి సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దయాలసిస్ పేషెంట్ కు ఆర్థిక సహాయం.



ఏన్కూర్, నేటి శుభోదయ: ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 80 వ స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నాచారం ఆరోగ్య ఉపకేంద్రం లోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన ఆశా వర్కర్ బానోతు విజయ ఇటీవల కాలంలో రెండు కిడ్నీలు దెబ్బతినడంతో అనారోగ్యానికి గురైనారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సహృదయంతో స్పందించి డాక్టర్ బాలకృష్ణ సహాయంతో బానోతు విజయ కు 20000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నా న్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ వైద్య సిబ్బంది అందరు కలిసి మంచి మనసుతో చేసిన సహాయానికి వైద్య సిబ్బందికి తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉషాకిరణ్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి
సదాశివపేట పట్టణంలోని పాతకేరి ప్రాంతంలో ఉషాకిరణ్ యూత్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా పులిమామిడి రాజు జాతీయ పతాకానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనం తరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాలాపనతో పరిసర ప్రాంతం దేశభక్తి భావంతో మార్మోగింది.అనంతరం పులిమామిడి రాజు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవ వంటి రంగాల్లో యువత ముందుండాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, దేశభక్తి పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. నేటి యువత టెక్నికల్ చదువులు చదువుకోవాలని, మీ యొక్క నైపుణ్యత ను దృష్టిలో ఉంచుకొని ఆ రంగంలో ముందుకు వెళ్లినట్లయితే మీయొక్క లైఫ్ సెటిల్ అవుతుందని పులిమామిడి రాజు యువతకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా ఉషాకిరణ్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పులిమామిడి రాజు పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఉషాకిరణ్ యూత్ అధ్యక్షులు బామిని రవి కుమార్, నీలి శ్రీనివాస్, సురేష్, వెంకటేశం, యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పద్మ మాణిక్యం, పండాల జగన్నాథం, మేకల సంగమేశ్వర్, పరామదాసు, తాలెల్మ రాము, మోహిజ్, జావెద్, ఫహీం,ముక్తార్,ఆరెట్లనర్సింలు, శివ, 12వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

నిజామాబాద్ రూరల్ దర్పల్లినేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు 15:
దర్పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ (వీ=ా) కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సంద ర్భంగా తహసీల్దార్ టి. శాంత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సలామీ సమర్పించారు. అనంతరం ఆమె మండల ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.గాంధీజీ, అంబేద్కర్ మరియు స్వాతంత్ర్య సమరయో ధుల త్యాగాలను స్మరించుకుంటూ, మండల అభివృద్ధికి మరియు ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా




తహసీల్దార్ పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో బి. మారుతి, డిప్యూటీ తహసీల్దార్ సాయిలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ (=×) రాజేశ్వర్, జీపీఓలు (ఔూా), స్థానిక పోలీసులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం వైద్య సిబ్బంది మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్ర మంలో ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు మరియు ఆసుపత్రి ఇతర సిబ్బంది విశేషంగా పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలను విజయవంతం చేశారు.

## షాబాద్ ఎమ్మార్వో అన్వర్, ఏవో దండం విజయచంద్రకు ఉత్తమ ఉద్యోగుల అవార్డులు

షాబాద్ ఆగస్ట్15 నేటి శుభోదయ
దేశ 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన షాబాద్ ఎమ్మార్వో అన్వర్ ఉత్తమ ఎమ్మార్వోగా, ఏవో దండం విజయచంద్రకు ఉత్తమ ఏవోగా అవార్డులు లభించాయి. ఈ అవార్డులను జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా వారు అందుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచే యడం, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థ వంతంగా అమలు చేయడంలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ఉత్తమ అధికారులుగా ఎంపిక చేసి,



కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందు కోవడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్య త్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.ఉత్తమ ఎమ్మార్వో, ఉత్తమ ఏవోగా అవార్డులు అందుకున్న అన్వర్, దండం విజయచంద్రలను అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు అభినందించారు.

## మహనీయుల త్యాగాలు మరువలేనివి : ప్రిన్సిపాల్ డాక్టర్ గోపి



ఖమ్మం, నేటి శుభోదయం: స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన మహనీయుల త్యాగాలు మరువలేని వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావా లని ప్రిన్సిపాల్ డాక్టర్ టి గోపి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీకి పూలమాలలు సమర్పించిన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు మేధావుల త్యాగాలతో తెచ్చుకున్న స్వాతంత్రాన్ని పరిరక్షించుకుంటూ ప్రపంచ దేశాలతో సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దీనిలో యువత, విద్యార్థులే కీలకమన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పసుమర్తి మధుసూదనరావు మాట్లాడుతూ విద్యార్థులే రేపటి దేశ అభివృద్ధిలో మూలస్తంభాలని పేర్కొన్నారు.

# ఘనంగా 80వ భారత స్వాతంత్ర్య









### • టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

ఖమ్మం, నేటి శుభోదయ:
80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమం ప్రారంభంలో ఉద్యోగులందరూ ముక్తకంఠంతో జాతీయ గేయం "వందే మాతరం" ఆలపించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఉద్యోగులందరూ "జనగణమన" జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. దీంతో యూనియన్ కార్యాలయ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో, జాతీయ స్ఫూర్తితో మార్మోగింది.

### స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి : గుంటుపల్లి శ్రీనివాసరావు

ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తి, దేశభక్తి నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ 80 వసంతాల కాలం లో భారతదేశం అనేక రంగాల్లో విశేషమైన ప్రగతిని సాధించిందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో, దేశ అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రజలకు చేరేలా అంకితభావంతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నిజాయితీ, నిబద్ధత, పారదర్శకతతో ప్రజలకు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ఉద్యోగులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. 80 ఏళ్ల చరిత్ర కలిగిన టీఎన్జీవోస్ సంఘంలో సభ్యులుగా ఉండటం మనందరి అదృష్టమని అన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా త్వరలోనే డీఏ, పీఆర్సీ సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు ప్రజా సంక్షేమం కోసం టీఎన్జీవోస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

### ప్రజాసేవే ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన బాధ్యత : కొణిదెన శ్రీనివాస్

టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి శ్రీ కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించుకోవాలని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న సమసమాజ నిర్మాణం, సామాజిక న్యాయం, సమానత్వం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు.ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడం ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యతాయుత వైఖరిని పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగుల సమస్యలను కూడా ఐక్యంగా పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు.

### దేశభక్తి స్ఫూర్తితో సాగిన వేడుకలు

జాతీయ పతాకావిష్కరణ అనంతరం యూనియన్ నాయకులు, ఉద్యోగులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, యర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్రశేఖర్, బెజ్జంకి ప్రభాకర చారి, అస్లాం, కోటపాటి రుక్మారావు, బిట్ట ప్రవీణ్, రాధిక రెడ్డి, విజయ, కోమలి, సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, దిలీప్, శంకర్ వెంకట్ రెడ్డి, స్టాలిన్, రమేష్, బి.కిషోర్ చందు, కృష్ణ, దేవేందర్, టిఎన్జిఓస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ ఫోరమ్స్ అధ్యక్షులు, కార్యదర్శులు, యూనియన్ బాధ్యులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ట్రస్టు ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ :
80 స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు స్థానిక మున్నూరు కాపు ట్రస్టు భవన్ నందు ఘనంగా జరిగాయి. ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్దన్ రావు మువ్వెన్నల జెండా ఆవిష్కరించారు. అనంతరం ట్రస్టు బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపుడుకోవటం మన అందరి బాధ్యత అని జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, మాజీ జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వర రావు,జిల్లా అధ్యక్ష – కార్యదర్శులు శీలంశెట్టి వీరభద్రం – పసుపులేటి దేవేందర కోశాధికారీ మదూరూ పూర్ణ చందర్ రావు, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి రమాదేవి, ట్రస్టు బోర్డు సభ్యులు మూలగొండ్ల శ్రీహరి, గట్టు మోహన్ రావు, గంగిశెట్టి శ్రీనివాస్,బైరెశెట్టి శ్రీనివాస్, ఇమ్మడిశెట్టి సంపత్, పసుపులేటి నాగేశ్వరావు, గొట్టం శ్రీనివాస్, గుండపనేని నరసింహరావు, గుండ్లపల్లి శేషగిరిరావు, మేకల నాగేందర్, ఆకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ :
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా కార్యాలయం, ఇందిరానగర్ కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు వి. వెంకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన అందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీవోస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి హాజరై స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. దేశ అభివృద్ధిలో ఉద్యోగులు, కార్మికుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు జి. బిక్కు నాయక్, జిల్లా కార్యదర్శి కాంపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కోడి లింగయ్య, జిల్లా కోశాధికారి అజ్మత్ బేగ్, నగర కార్యదర్శి రాంబాబు, ఓదేలు, జానిమియా, గట్టికొండ నాగేశ్వరరావు, అబ్దుల్ గఫూర్, కృష్ణయ్య, సీతారాములు, ఝాన్సీ, ఇందిరా, చంద్రశేఖర్, మాధవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దినోత్సవ ప్రాధాన్యతను వివరిం చారు. దేశ అభివృద్ధిలో ఉద్యోగులు, కార్మికుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు జి. బిక్కు నాయక్, జిల్లా కార్యదర్శి కాంపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కోడి లింగయ్య, జిల్లా కోశాధికారి అజ్మత్ బేగ్, నగర కార్యదర్శి రాంబాబు, ఓదేలు, జానిమియా, గట్టికొండ నాగేశ్వరరావు, అబ్దుల్ గఫూర్, కృష్ణయ్య, సీతారాములు, ఝాన్సీ, ఇందిరా, చంద్రశేఖర్, మాధవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



ఖమ్మం, నేటి శుభోదయ :ఖమ్మం నగరపాలక సంస్థ కార్యా లయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశా రు. అనం తరం అధికారులు, సిబ్బంది, ప్రజలను ఉద్దేశించి కమి షనర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.దేశ ప్రగతి ప్రభుత్వ యంత్రాంగం ఒక్కరి బాధ్యత కాదని, ప్రతి పౌరుడి సమిష్టి కృషి, అంకితభావంతోనే సాధ్యమవుతుందన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ : 80 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ది ఖమ్మం గ్రానైట్ అండ్ ట్రేడర్స్ మార్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ అధ్యక్షుడు కిషన్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులతోపాటు ఖమ్మం గ్రానైట్ క్వారీ లారీ యజమానుల సంఘం సభ్యులు కూడా పాల్గొని జండా వందన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఖమ్మం గ్రానైట్ యూనియన్ కి సేవలందిస్తున్న గౌరవ సలహాదారు నరేందర్ గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జానీ, వైస్ ప్రెసిడెంట్ పాషా, మరో వైస్ ప్రెసిడెంట్ గిరి, వైస్ ప్రెసిడెంట్ భద్రం, జాయింట్ సెక్రటరీ నరసరావు, జాయింట్ సెక్రెటరీ టు హనుమంతు, ఈసీ మెంబర్ వెంకటేష్, రమేష్, రఘు మూర్తి, క్వారీ లారీ యూనియన్ అధ్యక్షుడు బండారి మధు, వైస్ ప్రెసిడెంట్ కుంట శీను, సెక్రటరీ చింతల ఉపేందర్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పోలీస్ కమిషనరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



### • స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడమే ఆధునిక పౌరుడి పాత్ర : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వరంగల్ నేటి శుభోదయ :
భారతదేశం ఒక స్వతంత్ర సార్వభౌమ రాజ్యంగా ఆవిర్భవించడంతో ప్రపంచ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.హన్మకొండ నగర కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యేలు ఎంపీ ఎమ్మెల్సీలు,స్వాగతం పలికి ఘనంగా శాలువాలతో సన్మానించారు.అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం కార్యక్రమంలో పాల్గొని అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి,ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి స్వాతంత్ర్య సమరయోధులను,వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

### వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు ప్రదర్శన

వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శనలు వీక్షించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చి, ప్రేక్షకు లను విశేషంగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశంసా పత్రాలు,ప్రదానం చేశారు.మంత్రి పొంగులేటి ప్రసంగిం చారు.కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, నగర ప్రముఖులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మేడ్చల్--మల్కాజిగిరి, ఆగస్టు 15: మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) డా. కె. కేశవరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలను, వారి కుటుంబ సభ్యుల సేవలను స్మరించుకుంటూ జోహార్లు అర్పించారు. మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు.తెలంగాణ సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలనను అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదల ఆర్థికా భివృద్ధికి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు.గృహజ్యోతి, రేషన్ కార్డుల పంపిణీతో పాటు లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. బస్తీ దవాఖానాల ద్వారా ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందిస్తున్నట్లు వివరించారు.జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఆయన తన సందేశంలో వివరించారు.

**స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం..**వేడుకలకు హాజరైన స్వాతంత్ర్య సమరయోధులు జానాభాయ్, రాజారెడ్డిలను ప్రభుత్వ సలహాదారు కేశవరావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డీసీపీ సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు..**విద్యాశాఖ ఆధ్వర్యంలో కీసర ఎంజీపిటీసీ, శామీర్‌పేట జెడ్పీహెచ్ఎస్, ఉప్పల్





టీజీఎంఆర్, మేడిపల్లి జెడ్పీహెచ్ఎస్, గిరిజన వసతి గృహం, కుత్బుల్లాపూర్ ఎస్సీ సంక్షేమ శాఖ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్య ప్రదర్శనలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మను చౌదరి జ్ఞాపికలు అందజేసి అభినందించారు.

**ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు..**జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రశంసాపత్రాలు అందజేశారు. డీసీపీ సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డిలతో కలిసి ప్రశంసాపత్రాలను





అందించారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, కలెక్టరేట్ పరిపాలన అధికారి సీతారాం, ఇన్‌చార్జి డీఆర్‌డీవో పీడీ కాంతమ్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఏన్కూర్, నేటి శుభోదయ:::
ఏన్కూర్ మండల వ్యాప్తంగా ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ కార్యా లయంలో పాఠశాల ,కాలేజీలలో జాతీయ జెండాను ఎగరవేశారు.ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ సమైక్యతను చాటుతూ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు విద్యార్థులు,అధికారులు నాయకు లు ఉత్సవ భరిత వాతావరణంలో నిర్వహించారు.ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూఎందరో మహానుభావులు త్యాగ ఫలితంగానే దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగ మూర్తులు చేసిన సేవలు త్యాగాలు మరువలేమ అని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదర భావం, దేశభక్తి పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు ఎస్సై సంధ్య ,తాహ సిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ,ఏవో నరసింహారావు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,మేడ ధర్మారావు, పలువురు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను భవిష్యత్ తరాలకు అందిస్తూ, దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్య తను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా



తెలంగాణ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఉద్యమాన్ని ముందుండి నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశా రు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితోనే తెలంగాణ హక్కుల కోసం జరిగిన ఉద్యమం కూడా సాగిందని పేర్కొన్నారు.దేశం, తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా సుభిక్షంగా, శాంతియుతంగా, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పగడాల నరేందర్ చేత బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరింపజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రివేణిలో త్రివర్ణ శోభ





### జాతీయ స్ఫూర్తితో మురిసిన పాఠశాల ప్రాంగణం

ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రివేణి స్కూల్స్, ఖమ్మం శాఖలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమైన వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. కె. ధనమూర్తి, ఎం.డి., పల్మనాలజిస్ట్, కొప్పు చెస్ట్ హాస్పిటల్ పాల్గొని, పాఠశాల ప్రిన్సిపాల్ తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలతో తమ దేశభక్తిని చాటుకున్నారు. 'చక్ దే ఇండియా', 'ఇండియా వాలే', 'ఫిర్ భీ దిల్ హై హిందుస్తానీ', 'వందే మాతరం' వంటి దేశభక్తి గీతాలపై విద్యార్థులు చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు భారతమాత, ఛత్రపతి శివాజీ, జవహర్‌లాల్ నెహ్రూ తదితర జాతీయ నాయకుల వేషధారణతో పాటు ఆర్మీ అధికారుల దుస్తుల్లో దర్శనమిచ్చి దేశభక్తి స్ఫూర్తిని చాటారు. వారి హావభావాలు, ఆత్మవిశ్వాసం, ర్యాంప్ వాక్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం మిఠాయిల పంపిణీ చేపట్టారు. ఉపాధ్యాయులు కవితలు, దేశభక్తి గీతాలతో అలరించారు.

ముఖ్య అతిథి డా. కె. ధనమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ఆరోగ్యవంతమైన యువత అవసరమని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ శారీరక వ్యాయామం చేయడం, పోషకాహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, పరిశు భ్రత పాటించడం వంటి మంచి అలవాట్లను



పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు. గెస్ట్ ఆఫ్ ఆనర్ అప్పారావు విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమైన సందర్భమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు క్రమశిక్షణ, ఐక్యత, దేశసేవతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమాలతో వేడుకలు వైభవంగా కొనసాగాయి.

## మహనీయుల త్యాగ ఫలితమే మన స్వతంత్ర భారతావని : మాజీ వార్డ్ కౌన్సిలర్ జయమ్మ

### ఘనంగా అంబేద్కర్ సెంటర్లో జాతీయ త్రివర్ణ జెండా విష్కరణ

వరంగల్ నేటి శుభోదయ :
ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛ-స్వాతంత్ర్యం అనుభవిస్తు న్నామని 18వ మాజీ వార్డ్ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ అన్నారు.హనుమకొండ జిల్లా పురపాలక సంఘం పరకాల పట్ట ణంలో 18వ వార్డు రాజపేట కాలనీ నందు మెయిన్ రోడ్ అంబేద్కర్ విగ్రహం



సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్ పసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 18వ మాజీ వార్డ్ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ విచ్చేసి శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా త్రివర్ణ పతాకా జాతీయ జెండాలను ఆవిష్కరించారు,స్థానిక ప్రజలు, యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వందేమాతరం మరియు జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను,స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ప్రజలు, నాయ కులు నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ..త్యాగమూర్తులను స్మరించుకోవడం అందరి కర్తవ్యమని, దేశంలో అమలవుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు. ఈ వేడుకలలో పాల్గొన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు,ఒంటేరు కుమార్, గడిపె రమా కాంగ్రెస్ పార్టీ యువజన సీనియర్ నాయకులు ఒంటేరు రమేష్,పసుల లక్ష్మణ్, గోవింద రవీందర్, గోవిందా ప్రకాష్, ఏకు సారంగపాణి, గడిపె ప్రశాంత్, కోగిల పాణి, గోవింద రాజేష్, విద్యాలయ పబ్లిక్ స్కూల్, కరస్పాండెంట్ గోపి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, స్థానిక వార్డ్ ప్రజలు,తదితరులు ఉన్నారు.

# విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది

### హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయినాల శ్రీకాంత్

నిజామాబాద్ రూరల్ సిరికొండ,నేటిశుభోదయప్రతినిధిఆగస్టు 15:సిరికొండ మండలం లోని తూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన న, విద్యార్థులను హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ అయినాల శ్రీకాంత్ విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా అయినాల శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించి సరైన ప్రోత్సాహం అందిస్తే వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందని అన్నారు. విద్య అనేది కేవలం మంచి మార్కులు సాధించడానికి మాత్రమే పరిమితం కాదని, ప్రతి విద్యార్థి జీవితాన్ని సరైన దిశలో నడిపించే గొప్ప సాధనమని పేర్కొన్నారు.విద్య ద్వారా జ్ఞానం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం పెంపొందుతాయని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి సమాజానికి నాయకత్వం వహించే పౌరులని, అందువల్ల ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థుల్లో ప్రతిభకు



ఏమాత్రం కొదవ లేదని అన్నారు. వారికి సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, అవసరమైన సహకారం అందిస్తే ఉన్నత స్థాయికి ఎదిగి తమ కుటుంబంతో పాటు గ్రామానికి, సమాజానికి, దేశానికి మంచి పేరు తీసుకురాగలరని పేర్కొన్నారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించడం ద్వారా వారి కృషిని గుర్తించడంతో పాటు, మిగిలిన విద్యార్థుల్లో కూడా చదువుపై ఆసక్తి, పోటీ తత్వం, సాధించాలనే పట్టుదలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.విద్యార్థులు కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడమే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, మానవత్వం, సామాజిక బాధ్యత వంటి లక్షణాలను అలవర్చుకుని ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "విద్యతో విజ్ఞానం.. విజ్ఞానంతో అభివృద్ధి.. అభివృద్ధితో సమాజ ప్రగతి" అనే లక్ష్యంతో విద్యార్థులను ప్రోత్సహించేందుకు హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ భవిష్యత్తులోనూ తన వంతు కృషి కొనసాగిస్తుందని అయినాల శ్రీకాంత్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ జింక రాజేందర్, వార్డు సభ్యులు రాజు, రవి, మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు హరీష్ గౌడ్, మాజీ సర్పంచ్ దేవరాజ్, గ్రామ యువకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం

కేశంపేట, నేటి శుభోదయ
కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను యువనా యకుడు ప్రేమ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. గ్రామంలోని యువత, పెద్దలు పెద్ద



సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ,,దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, విద్య, క్రమశిక్షణ, సేవాభావంతో సమాజ ప్రగతికి కృషి చేయాలని సూచించారు.గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం దేశ సమైక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామస్థులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## న్యూ వరల్డ్ అడ్మైర్ హైస్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ : స్థానిక భూరాన్ పురం లో గల న్యూ వరల్డ్ అడ్మైర్ హై స్కూల్ లో శనివారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. హై స్కూలు కరస్పాండెంట్ కాపూరి మణిమాల జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రసంగించారు. పాఠశాలలో వివిధ తరగతుల బాలబాలికల చేత సాంస్కృతిక ప్రదర్శనలను తలపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి సుమయ్య ఫిర్దోసి, రజని, పాఠశాల స్టాఫ్ పాల్గొన్నారు.



# 31 డివిజన్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ : భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నగరంలోని 37వ డివిజన్, కమాన్ బజార్, పెంటగడ్డ బజార్, బ్రాహ్మణ బజార్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో వందల ఏళ్లపాటు బానిసత్వాన్ని అనుభవించిన భారత ప్రజలకు స్వాతంత్ర్యం అందించేందుకు సర్దార్ వల్లభభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, వీర సావర్కర్ తదితరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమన్నారు. వారి స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వేలు సహా అనేక రంగాల్లో దేశం సాధిస్తున్న ప్రగతి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గతంలో ప్రపంచ దేశాల వైపు భారత్ చూసే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం భారత్ వైపు ప్రపంచ దేశాలు చూసే స్థాయికి దేశం ఎదిగిందని అన్నారు. ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ధార్మిక సెల్ కో–కన్వీనర్ దారుకుమల్లి శ్రీలక్ష్మి రెడ్డి, పసుమర్తి సంతోష్, కన్వీనర్లు సూర విష్ణు, గుర్రాల నాగేందర్, బీజేపీ నాయకులు మంద వీరయ్య, ధారా ప్రసాద్, కొదుమూరు ముక్తేశ్వరరావు, అర్వపల్లి మధు, ధారా శ్యాము, బండారు శ్రీనివాసరావు, బలవంత పురోహితు, పంతంగి అశోక్ కుమార్, త్రిపురనేని బాలాజీ, పిల్లుట్ల పావని, రాజ్‌పూట్ సంధ్య, కోరుకొండి విజయ, ఈగల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దవెల్లిలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అదుర్స్



కేశంపేట, నేటి శుభోదయ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి, జాతీయ సమైక్యత, భారతీయ సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా వివిధ కళా ప్రదర్శనలు చేపట్టారు. విద్యార్థుల అద్భుతమైన నృత్య ప్రదర్శనలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమలోని ప్రతిభను చాటుతూ ఎంతో ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల ప్రదర్శనలు, దేశభక్తి నినాదాలతో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థుల ప్రతిభను చూసిన ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు వారిని అభినందించారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి భావనను పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ సపురా అమెర్, వార్డు సభ్యులు నాగరాజు, చంద్రయ్య, రమేష్ నాయక్, రాము, మంజుల జంగేశ్, వెంకటమ్మ, మల్లయ్య, స్కూల్ చైర్మన్ అనిత, మాజీ స్కూల్ చైర్మన్ ఉమాపతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

# మహిళల పేరుతోనే స్మార్ట్ రేషన్ కార్డులు



మేడ్చల్--మల్కాజిగిరి, ఆగస్టు 15: ప్రజలకు మరింత సులభతరంగా రేషన్ సేవలు అందించాలన్న ఉద్దేశంతో భౌతిక కార్డుతో పాటు డిజిటల్ రూపంలోనూ స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. కుటుంబంలోని మహిళ పేరుతోనే కార్డు జారీ చేయడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలోని ఎస్ఎన్ఆర్ వేద్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులకు ఆయన స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను తెలుసుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలనే లక్ష్యంతో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1,39,622 కొత్త రేషన్ కార్డుల ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నెలా సుమారు 14 నుంచి 15 వేల టన్నుల సన్నబియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేస్తున్నామన్నారు. వసతి గృహాల్లోనూ ఒకే రకమైన ఆహార పట్టికను అమలు చేస్తూ సన్నబియ్యంతో పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నట్లు వివరించారు.

**క్యూఆర్ కోడ్‌తో పూర్తి వివరాలు**

స్మార్ట్ రేషన్ కార్డు ముందు భాగంలో రేషన్ కార్డు సంఖ్య, లబ్ధిదారుడి పేరు, రేషన్ దుకాణం సంఖ్య ఉంటాయని కలెక్టర్ తెలిపారు. వెనుక భాగంలో మండలం, జిల్లా, రాష్ట్ర వివరాలతో పాటు క్యూఆర్ కోడ్ ఉంటుందన్నారు. మొబైల్ ఫోన్‌తో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే కార్డుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని చెప్పారు. టి--రేషన్ మొబైల్ అనువర్తనం ద్వారా కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉన్నారు, ఇప్పటివరకు ఎంత రేషన్ తీసుకున్నారు, రేషన్ దుకాణం వివరాలు తదితర సమాచారాన్ని తెలుసుకో వచ్చన్నారు. భౌతిక రేషన్ కార్డు వెంట లేకపోయినా మొబైల్‌లోని డిజిటల్ కార్డు క్యూఆర్ కోడ్ ద్వారా రేషన్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏ కమిటీ సభ్యుడు జైపాల్ రెడ్డి, టీజీఎల్‌డీఏ చైర్మన్ చరణ్ కౌశిక్, ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్లు, కీసరఆర్డీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్లు, వివిధశాఖలఅధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్య వేడుకలు

- టీజీవో కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- మహనీయుల ఆశయాలు భావితరాలకు మార్గదర్శకం
- తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్నో కన్నీటి జ్ఞాపకాలు, లెక్కలేనన్ని త్యాగాలు దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని అమరవీరుల ధైర్యం.. మహనీయుల సుదీర్ఘ పోరాటాల ఫలితమే నేటి స్వేచ్ఛా భారతమని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుపకొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి లుహోఅన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ కుటుంబాలను, సుఖాలను, చివరికి ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి భారతీయుడు హృదయంలో పదిలపరచుకోవాలని పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఖమ్మంలోని టీజీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో కొంగర వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తి స్ఫూర్తితో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వెనుక ఎందరో అమరుల కన్నీళ్లు, రక్తం, త్యాగం దాగి ఉందని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, గౌరవంతో జీవించే హక్కును పొందడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కులం, మతం, ప్రాంతం, భాష వంటి భేదాలకు అతీతంగా దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. మహనీయుల ఆశయాలను పుస్తకాలకే పరిమితం చేయకుండా మన ఆలోచనల్లో, ఆచరణలో ప్రతిబింబింపజేసినప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని చెప్పారు.

**భావితరాలకు త్యాగాల స్ఫూర్తి అందాలి**

జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట చరిత్రను నేటి తరం విద్యార్థులు, యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛ కోసం మహనీయులు ఎదుర్కొన్న కష్టాలు, జైలు జీవితం, త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని అన్నారు. దేశ అభివృద్ధి కేవలం ప్రభుత్వాల బాధ్యత కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే బలమైన, సమానత్వ భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహనీయుల కలల భారతాన్ని నిర్మించేందుకు నిజాయితీ, నిబద్ధత, మానవత్వం, దేశభక్తి ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకాలు కావాలని ఆకాంక్షించారు. యువత దేశ భవిష్యత్తు పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు, టీజీవో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కొండపల్లి శేషు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సతీష్, అనంత్, హరీష్, బాలాజీ, జిల్లా బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి. జ్యోతి, శాంతి, డాక్టర్ బి. శ్రీనివాసరావు, డాక్టర్ కె. కార్తీక్, డాక్టర్ ఆర్. సుజిత్ రెడ్డి, కృష్ణార్జునరావు, సిహెచ్. కృష్ణ కిరీటి, ఉమామహేశ్వర్ రెడ్డి, రామారావు, ఎస్.వి.కె. నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# వి.డి.వోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక వి.డి.వోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. భారతామాతాకి జై అంటూ సాగిన నినాదాలతో రెజొనెన్స్ పాఠశాల ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ మనం ఈ రోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ప్రతిఫలం. అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలి. అలాగే వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశ ఉన్నతికి మన వంతు కృషి చేయాలి. వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో, ఆ కలలను మనమందరం సాకారం చేయాలి. ప్రపంచ వ్యాప్తంగా మన దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందేలా చేయడం మన బాధ్యత అని తెలిపారు. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ మనం భారతదేశంలో పుట్టడమే ఎంతో గర్వించదగ్గ విషయమని ఇటువంటి పుణ్య భూమిలో పుట్టిన మనం ఎంతో నిబద్ధతతో, పట్టుదలతో చదువులో రాణించాలని విద్యార్థులను కోరారు. భారతదేశ స్వాతంత్ర సముపార్జన కోసం, స్వేచ్ఛాయుత పాలన కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నారులకు వివిధ అంశాలలో నిర్వహించిన, ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానోత్సవం చేసారు. డైరెక్టర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ ఆగస్టు 15 వ తేదీ ప్రతి భారతీయ పౌరుడికి చాలా ముఖ్యమైన రోజు. ప్రతి దేశానికి పరుల పాలన లేదా ఆక్రమణ నుండి విముక్తి లభించిన రోజు, ప్రపంచంలో ఎక్కడున్నా భారతీయులందరూ ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా పండుగలాగా జరుపుకోవాలి అని తెలియజేసారు. డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, నీలిమ , శ్రీధర్రావు చిన్నారులకు, అధ్యాపక బృందానికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అందించారు. పలువురు చిన్నారులు దేశంకోసం ప్రాణాలు అర్పించిన వీరుల వేషధారణలో అలరించారు. దేశం మనదే, వందేమాతరం, ఈ జెండా అంటూ సాగిన నృత్యాలు విద్యార్థులను అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం రసవత్తరంగా సాగాయి. ఈ వేడుకలలో ప్రధానోపాధ్యాయులు టి.గోపల క్రిష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్టెమిస్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్లో

**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**దేశాభివృద్ధిలో 'యువశక్తి' కీలకమని స్ఫూర్తి నింపిన స్టెమా స్పార్క్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు**





ఖమ్మం, నేటి శుభోదయ : స్థానిక స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి లు విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత్ మాతాకి జై అంటూ సాగిన నినాదాలతో స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను పూలమాలలతో సత్కరించి గౌరవ వందనం చేసి వారిని స్మరించుకుంటూ తదనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం–2026 థీమ్గా 'యువశక్తి'ని భారత ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. భారత దేశ భవిష్యత్తు, ఆస్తి ఐన యువత దేశాభివృద్ధిలో చాలా కీలకమని యుక్తవయస్సులో ఉన్న ఇంటర్మీడియట్ విద్యార్థులు అనుకూలత, నిరంతర ప్రయత్నం, దూరదృష్టి, లక్ష్యసాధన, మంచి క్రమ శిక్షణ, ప్రణాళికతో జాతీయస్థాయి పోటీ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించి నూతన పరిశోధనలు ఆవిష్కరణలతో భారతదేశ కీర్తిప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేసినప్పుడు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అసువులు బాసిన అమరుల ఆకాంక్షలు నెరవేరుతాయని తెలియజేసారు. స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్లో పరిమిత విద్యార్థులు, నిష్ణాతులైన అధ్యాపక బృందం, నిరంతర పర్యవేక్షణతో మెయిన్స్, ఐ.ఐ.టి. అభ్యర్థులను విజయతీరాలకు చేర్చటమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలియజేసి అందరికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ స్వతంత్ర భారతంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, మేధావులుగా స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్, శ్రీనగర్ తీర్చిదిద్దుతున్నందుకు గర్వంగా ఉందని తెలియజేస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ అందరికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ యం. ప్రసాద్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

# త్యాగాల చరిత్రను భావితరాలకు తెలియజేయాలి



నేరేడ్‌మెట్, ఆగస్టు 15: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సైనిక్‌పురిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన తిరంగా ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. భారతదేశం ఒకప్పుడు విశ్వగురువుగా నిలిచిందని, సనాతన ధర్మం, సంప్రదాయాలకు నిలయంగా వర్ధిల్లిందన్నారు. విదేశీ దండయాత్రలు, అనంతరం బ్రిటిష్ పాలనలో దేశ ప్రజలు ఎన్నో కష్టాలు అనుభవించారని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు లక్షలాది మంది ప్రాణత్యాగాలు చేశారని, కోట్లాది మంది జైళ్లలో మగ్గారని గుర్తుచేశారు. సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా, కొమురం భీమ్ వంటి మహనీయుల త్యాగాలు దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపాయన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛగా మువ్వన్నెల జెండాను ఎగురవేస్తున్నామని పేర్కొన్నారు. త్యాగాల చరిత్ర లేకుండా వర్తమానం లేదని, స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను నేటి తరానికి తెలియజేయాలని సూచించారు. దేశం అంటే కేవలం అభివృద్ధి మాత్రమే కాదని.. సంప్రదాయం, విశ్వాసం, ఐక్యతకు ప్రతిరూపమని అన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, కచ్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్ వరకు భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు వేరైనా భారతీయులంతా ఒక్కటేనని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్న ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సాయి కిరణ్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన కార్యక్రమం అభినందనీయమన్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, బాధ్యతాయుత పౌరస్ఫూర్తిని భావితరాల్లో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాణిక్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఆర్.కె. శ్రీనివాస్, సీనియర్ నాయకులు వి.కె. మహేష్, గాండే సుధాకర్, సాయి కిరణ్‌రెడ్డి, ప్రసన్న, అంజలి, నవీన్, సూర్య, జగదీష్‌గౌడ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ సమైక్యతే మన బలం.. యువతే దేశ భవిష్యత్తు

నేరేడ్‌మెట్, ఆగస్టు 15: దేశ సమైక్యత, సార్వభౌమత్వ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్ సీఈవో, మల్కాజిగిరి ప్రింట్ మీడియా కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గిరి గడ్డమీది పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నేరేడ్‌మెట్‌లోని అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్ ఆవరణలో గిరి గడ్డమీది ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు, స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరి గడ్డమీది మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా యువత దేశ భద్రత, సమగ్రత కోసం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. దేశానికి వ్యతిరేకంగా జరిగే విధ్వంసక చర్యలను అడ్డుకునేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దేశభక్తి భావనను యువతలో మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ సంక్షేమం కోసం తనవంతు బాధ్యతగా వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.




**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు..**

కేశవ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ ఓల్డ్ పోలీస్‌స్టేషన్ చౌరస్తాలో జరిగిన వేడుకల్లో ప్రముఖ సీనియర్ భాజపా నాయకుడు, మాజీ వైస్ చైర్మన్ ఎం. బాలలింగం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలలింగం మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం సాధించిన భారతదేశాన్ని మరింత అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. యువత ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకొని సమాజ సేవలో ముందుండాలని కోరారు. ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా సామాజిక బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భద్రత, ఐక్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని పేర్కొన్నారు.

**వీధివీధినా దేశభక్తి సందేశం..**

వినాయక్‌నగర్‌కు చెందిన సామాజిక కార్యకర్త రషీద్ ప్రత్యేకంగా ద్విచక్రవాహనంపై జాతీయ పతాకం, ప్రజల్లో చైతన్యం కలిగించే పలకను ప్రదర్శిస్తూ వీధివీధినా తిరుగుతూ దేశభక్తి సందేశాన్ని ప్రచారం చేశారు. అనంతరం అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరై మాట్లాడారు.
రషీద్ మాట్లాడుతూ.. తాను ముస్లిం అయినప్పటికీ దేశ సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలను యువత, ప్రజలకు చేరవేయడాన్ని తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమాల్లో కేశవ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్, వినోద్, శ్రీనివాస్, అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్ సిబ్బంది శివ గడ్డమీది, అర్జున్, అరుణ్, సునీత, స్రవంతి, భాను, వైద్యులు డా. రోహన్, డా. చెంగలి రేఖ, డా. హర్షవర్ధన్, అశ్విన్ గడ్డమీది, ఆర్యన్, క్లింకార, హరియాంష్, శ్రీతన్వి తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతను కాపాడటంలో యువత కీలకపాత్ర

శామీర్‌పేట, ఆగస్టు 15: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, సమగ్రతను కాపాడటంలో యువత కీలకపాత్ర పోషించాలని జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్‌రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్‌--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కీసర సర్కిల్ శామీర్‌పేట డివిజన్ పరిధిలోని దేవరయాంజాల్‌లో నిర్వహించిన వేడుకల్లో మహాత్మాగాంధీ, భగత్‌సింగ్, బాబూ జగ్జీవన్‌రామ్, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు జైపాల్‌రెడ్డి, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ నడిబొడ్డున జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద, సాదా లింగారెడ్డి కాలనీ, తూంకుంట డబుల్ బెడ్‌రూం కాలనీలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ జైపాల్‌రెడ్డి పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్, దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గ్రంథాలయం, తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంతాయిపల్లి ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. యువత




దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమాల్లో మాజీ ఉపసర్పంచి టి. శంకర్‌గౌడ్, సీతారామస్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ పి. లక్ష్మీనారాయణ, మాజీ ధర్మకర్తలు ఎ. భారతి, వి. మురళిగౌడ్, ఎన్. హరిగోపాల్, పి. నర్సింహారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పి. ధర్మారెడ్డి, ఎం. సాయికుమార్, ఎస్. దుర్గయ్య, సి. బిక్షపతి, ఎన్. మహేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ కె. మీనాకుమారి, స్థానికులు పి. యాదగిరి, కె. నాగేశ్‌గౌడ్, కె. నర్సింహారెడ్డి, కె. వేణు, డి. శ్రీరాములు, టి. రాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె. రమేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బి. నితిన్‌రెడ్డి, పి. సాయిమనీష్ తదితరులు పాల్గొన్నారు.

# 80 ఏళ్ల స్వతంత్ర భారత ప్రస్థానానికి ఘన నివాళి

## దేశభక్తి స్ఫూర్తితో ప్రియదర్శిని ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ

ప్రియదర్శిని మహిళ ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్)లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, దేశభక్తి స్ఫూర్తితో నిర్వహించారు. స్వాతంత్ర్యం సాధించిన 80 ఏళ్లలో భారతదేశం సాధించిన ప్రగతి, సాంకేతిక అభి వృద్ధి, విద్యా విప్లవం, ఆర్థిక పురోగతి తదితర అంశాలను స్మరించుకుంటూ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థినులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్, పిరమిడ్ ప్రదర్శన, దేశభక్తి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించిన నాటి నుంచి 80 ఏళ్లలో భారతదేశం అనేక రంగాల్లో విశేష ప్రగతిని సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశభక్తి, అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకు, విద్య నుంచి సాంకేతిక రంగం వరకు భారత్ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. యువత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే శక్తిగా ఎదిగి, జ్ఞానం, నైపుణ్యం, క్రమశిక్షణ, దేశభక్తితో వికసిత భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డైరెక్టర్ సాదినేని అనిల్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం భారత్ ఎదుర్కొన్న అనేక సవాళ్లను అధిగమిస్తూ ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఎదిగిందన్నారు. పారిశ్రామిక, వ్యవసాయ, విద్యా, వైద్య, అంతరిక్ష, డిజిటల్, సాంకేతిక రంగాల్లో భారతదేశం సాధించిన పురోగతి ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) భారతదేశ భవిష్యత్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించబోతోందని అన్నారు. వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, తయారీ, రక్షణ, సేవారంగం,





స్టార్టప్‌లు వంటి అనేక రంగాల్లో ఏఐ వినియోగం దేశ అభివృద్ధికి మరింత వేగాన్ని అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఏఐ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అభ్యసించి, భారతదేశాన్ని ప్రపంచ సాంకేతిక శక్తిగా తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల గోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల అకడమిక్ ప్రతిభతో పాటు దేశభక్తి, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించడం విద్యాసంస్థల ముఖ్య బాధ్యత అని అన్నారు. విద్యార్థులు తమ జ్ఞానం, నైపుణ్యాలను దేశ నిర్మాణానికి వినియోగించాలని పిలుపునిచ్చారు. మా సంస్థ, అంకితభావంతో పనిచేస్తున్న మా అధ్యాపకులు, సిబ్బంది, అలాగే మా విద్యార్థులు అకడమిక్స్, ప్లేస్‌మెంట్స్, ఇన్నోవేషన్ మరియు సమగ్ర అభివృద్ధి రంగాల్లో సాధిస్తున్న విజయాల పట్ల ఎంతో గర్విస్తున్నట్లు, ఈ ప్రత్యేకమైన సందర్భంగా ఐక్యత, సమగ్రత, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలను కాపాడుతూ, దేశం పట్ల మన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం” అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు సాధించే ప్రతి విజయం వ్యక్తిగత ప్రగతితో పాటు దేశ ప్రగతికి దోహదపడేలా ఉండాలని ఆకాంక్షించారు. అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశ ప్రస్థానం ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యాల ద్వారా విద్యార్థులు ప్రపంచ స్థాయిలో తమ ప్రతిభను చాటాలని, అదే సమయంలో దేశం పట్ల తమ బాధ్యతను గుర్తించాలని అన్నారు. “మీ విజయమే మీ కుటుంబానికి, మీ సంస్థకు మాత్రమే కాకుండా దేశానికి కూడా గర్వకారణం కావాలి” అని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు నిర్వహించిన క్రమశిక్షణతో కూడిన మార్చ్‌పాస్ట్, ఆకట్టుకునే పిరమిడ్ ప్రదర్శన, దేశభక్తిని ప్రతిబింబించే దేశభక్తి నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థినుల ఉత్సాహభరిత ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సాదినేని రంగారావు, సాదినేని అప్పారావు, వివిధ విభాగాల అధిపతులు, నాక్ కోఆర్డినేటర్ ఎన్ జయమ్మ, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, కల్చరల్ ఇన్‌చార్జ్ ఆర్.ఎన్. ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ కె. విల్సన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో విజయవంతం చేశారు. “జై హింద్... జై భారత్... వందే మాతరం” నినాదాలతో ప్రియదర్శిని ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణం మార్మోగింది.

# ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవం

ఖమ్మం, నేటి శుభోదయ :::

స్థానిక ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాల లో శనివారం నాడు 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ డా. మొహ్మద్ జాకిరుల్లా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగాస్వాతంత్ర్యపోరాట యోధుల దేశ భక్తి ని అంకిత భావాన్ని ఈనాటి విద్యార్థులు స్వీకరించాలని సూచించారు. విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# బేబీమూన్ స్కూల్ నందు ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ఖమ్మం, నేటి శుభోదయ :::

ఖమ్మం చర్చి కాంపౌండ్ నందు గల ప్రముఖ విద్యాసంస్థ బేబీ మూన్ పాఠశాల ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ కేశ వీరన్న హాజరయ్యారు. ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ “భారతదేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులందరినీ ఈ సందర్భంగా స్మరించుకోవడం మనందరి కర్తవ్యం. దేశంలో ఆగస్టు 15న త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుందని. 200 ఏళ్ల బ్రిటిష్ ప్రభుత్వ పాలన నుంచి విముక్తి కోసం ఎందరో మహానుభావులు సుదీర్ఘ పోరాటం సాగించారని, దీని ఫలితంగా దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించిందని తెలుపుతూ మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేశారు. మనం భారత దేశంలో పుట్టడమే ఎంతో గర్వించదగ్గ విషయమని ఇటువంటి పుణ్యభూమిలో పుట్టిన మనం ఎంతో నిబద్ధతతో, పట్టుదలతో చదువులో రాణించాలని విద్యార్థులను కోరారు. యువతరం దేశభక్తిని పెంపొందించుకొని, దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యం అని గొప్పగా చాటి చెప్పారు. చదువుతో పాటు, క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి” అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. 3,4,5 తరగతుల విద్యార్థులు కొంతమంది రాజకీయ నాయకుల ప్రసంగాలు చేశారు. పలువురు చిన్నారులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించి విద్యార్థులు ప్రేక్షకులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తారకరామా ఆటోనగర్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

- పంద్రాగస్టు సందర్భంగా విజయలక్ష్మి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హెల్త్ క్యాంప్
- రక్తదాన చేసిన మెకానిక్స్





ఖమ్మం, నేటి శుభోదయ :::

ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో గల తారకరామా ఆటోనగర్ లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ఎం నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల వల్లనే ఈరోజు మనకు స్వాతంత్రం వచ్చిందని స్వాతంత్ర ఫలాలు మనకు మన పిల్లలకు భావితరాలకు చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిని ఆయన తెలిపారు. అనంతరం అన్ని విభాగాల వైద్యులు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ హెల్త్ క్యాంపులో సుమారు 350 మంది ఫోర్ వీలర్ టెక్నీషియన్స్ కు పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఎం నాగేశ్వరావు, కూరపాటి ప్రదీప్, పి విజయలక్ష్మి, టి సురేష్, కే హరీష్, కే రవి, మధువర్మ విజయలక్ష్మి హాస్పిటల్ బాధ్యులు పోలిశెట్టి అశోక్, భోజడ్ల చరణ్ తారకరామా ఆటోనగర్ అధ్యక్షులు మహంకాళి మల్లికార్జున్, కేశ గాని రవి, గుజ్జుల వెంకట్ రెడ్డి, గంగవరపు శ్రీనివాసరావు, ఎస్ కే పాషా, ఎస్ కే అక్బర్, భీముడు, పగడం ప్రసాద్, పెయింటర్ బ్రహ్మం కమిటీ సభ్యులు, మెకానిక్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఘనంగా పాల్గొన్న శ్రీ బండి రమేష్

నేటి శుభోదయ కూకట్పల్లి న్యూస్ ఆగస్టు 15, 2026.



కూకట్‌పల్లి: 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ బండి రమేష్ గారు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లాపూర్, మోతీ నగర్, ప్రశాంతి నగర్, కూకట్‌పల్లి (దేశాల్ ), కూకట్‌పల్లి దయార్‌గూడ, కేపీహెచ్‌బీ రోడ్ నంబర్--1, భారత్ నగర్ మార్కెట్, కైతలాపూర్ కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, బాలానగర్, ఓల్డ్ బోయినపల్లి, హస్మత్‌పేట్, కేపీహెచ్‌బీ ఫోరం మాల్ సమీపంలో నిర్వహించిన కార్యక్రమాలకు శ్రీ బండి రమేష్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీ బండి రమేష్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగన మోని అశోక్ పార్థివదేహాన్ని నివాళులు



**కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**

**కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి అండగా ఉంటాం**

**కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.**

**మృతుడు అశోకు గత ఐదు నెలల క్రితమే వివాహం**

వనపర్తి జిల్లా నేటి శుభోదయ
పెంట్లవెల్లి మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామానికి చెందిన మోని అశోక్ శుక్రవారం సాయంత్రం కొప్పునూరు గ్రామంలోని వ్యవసాయ పొలంలో షార్ట్ సర్కిట్ తో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఎట్లవెల్లి మండలంలోని మంచాలకట్ట గ్రామానికి చెందిన సంగన మోని తెలుగు రేణుకమ్మ కృష్ణయ్య దంపతులకు ఇద్దరు కుమారులు. ఈ కుటుంబం గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ భూములు కౌలు వేసుకుంటూ వ్యవసాయం చేసుకొని జీవనం సాగించేవారు. మీరు కొప్పునూరు గ్రామంలోని 10 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారు. రోజు లాగానే కులానికి వెళ్లిన సంఘనముని అశోక్ ట్రాన్స్ఫర్ దగ్గర విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబీకులు బంధువులు భార్య మిన్నంటి రోదనలతో విలపిస్తున్నారు. చేతికొచ్చిన కొడుకు కల్లారా మృతి చెందడం పెళ్లి అయ్యి సంవత్సరం తిరగక ముందుకే చనిపోవడం ఎంతో బాధాకరమని గ్రామంలో విషాయాలు అలుముకున్నాయి

## వెల్జాల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు తిరుమణి ప్రకాష్ గౌడ్**

నేటిశుభోదయ: తలకొండపల్లి: ఆగస్టు 15
తలకొండపల్లి, మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోని స్వామి వద్ద వివేకానంద యూత్ అధ్యక్షుడు తిరుమణి ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో మువ్వెన్నెల జెండాను ఎగురవేశారు. వివేకానంద ఆశయాలను స్మరిస్తూ.. ఈ సందర్భంగా వివేకానంద యూత్ అధ్యక్షుడు తిరుమణి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. యువతకు స్వామి వివేకానంద నిరంతర స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. "లేవండి, మేల్కొనండి, గమ్యం చేరేవరకు విశ్రమించకండి" అన్న వివేకానందుడి పిలుపును ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. దేశ నిర్మాణంలో, సమాజ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమైందని స్పష్టం చేశారు. వివేకానందుడి ఆశయ సాధనకు, గ్రామాభివృద్ధికి యువత అంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి పి సి ఎల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ వానరాశి రాములమ్మ, ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, పాలకవర్గ సభ్యులు, బిఆర్ఎస్ యువ నాయకులు వానరాశి వెంకటేష్ , జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యులు ముజుబుర్ రెహమాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నసీమా సుల్తానా, వార్డు సభ్యులు శేఖర్ యాదవ్ చెన్నకేశవులు, శతాక్షి శ్రీనివాసులు, రాజు గుప్తా, కారోబార్ రవికుమార్, యుగంధర్, సంపత్ కుమార్, మహేష్, మారుతి గౌడ్, రవి గౌడ్, బుర్రమని ఆంజనేయులు. గణేష్, మధు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ యువజన సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యులుయులు, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో వెల్జాల్ గ్రామం మార్మోగింది.

## దేశభక్తి స్ఫూర్తితో శ్రీవిద్య స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య వేడుకలు...





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,(నేటి శుభోదయ), భద్రాచలంలోని శ్రీవిద్య స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఎంఈఐ వెంకట పుల్లయ్య వేడుకలను ప్రారంభించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ టి. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఐక్యత, క్రమశిక్షణ, బాధ్యత, దేశభక్తి, దేశం పట్ల గౌరవం వంటి విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు. వేడుకలను విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందించారు. పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో హలీమ్ ఖాన్, జోనల్ ఇన్‌చార్జి చి. సాయి కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వానికి ప్రతీక అర్ధ సుధాకర్ రెడ్డి

**అందుబాటులో ఉండే నాయకుడు**

**ప్రజల కష్ట సుఖాలు తెలిసిన నాయకుడు**

**ప్రజా సమస్యలపై స్పందించే వ్యక్తి**

**పట్టణ కాంగ్రెస్ లో చైతన్యం కలిగించిన నాయకుడు**

**టి జె ఎం యు గౌరవ అధ్యక్షుడు**



వికారాబాద్ 15ఆగస్టు నేటి శుభోదయ
వికారాబాద్ అనంతగిరిపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
వికారాబాద్ పట్టణంలోని వార్డ్ నంబర్ 10 అనంతగిరిపల్లిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎజీవీఖ గౌరవ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డులోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటారు. వార్డ్ ఆఫీస్, అంగన్వాడీ భవనం, రచ్చకట్ట, ఆలంపల్లి, సుభాష్‌నగర్ కాలనీ, కుప్ప మజీద్ ఆవరణ, సెంట్రింగ్ ఆఫీస్, బుడగ జంగం కాలనీలో జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం జెండా ఆవిష్కరణకు పరిమితం కాకుండా దేశం పట్ల బాధ్యతను గుర్తు చేసే రోజుగా ప్రతి ఒక్కరూ భావించాలని అన్నారు.

ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం
వికారాబాద్ పట్టణ రాజకీయాల్లో అర్ధ సుధాకర్ రెడ్డికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజల సమస్యలు వినడం, వారి అవసరాలను తెలుసుకోవడం, సాధ్యమైనంత వరకు పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రధాన లక్షణంగా నిలుస్తోందని చెబుతున్నారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండే నాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. వార్డులోని సామాన్య ప్రజల నుంచి కార్మికులు, వ్యాపారులు, యువత, మహిళలు, వివిధ వర్గాల ప్రజల వరకు ఎవరైనా తమ సమస్యతో సంప్రదించగలిగే విధంగా అర్ధ సుధాకర్ రెడ్డి అందుబాటులో ఉంటారని స్థానికులు చెబుతున్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారులతో మాట్లాడటం, సమస్య పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేయడం ఆయనకు ప్రజల్లో మంచి పేరు తీసుకువచ్చిందని పేర్కొంటున్నారు.

కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి
ఎజీవీఖ గౌరవ అధ్యక్షుడిగా కార్మిక వర్గంతో కూడా అర్ధ సుధాకర్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నాయి. కార్మికుల సమస్యలు, వారి హక్కులు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వారి తరఫున మాట్లాడేందుకు ముందుండే నాయకుడిగా ఆయనను కార్మికులు గుర్తిస్తున్నారు. కార్మికులకు ఎప్పుడు అవసరం వచ్చినా అందుబాటులో ఉండే స్వభావం ఆయనకు కార్మిక వర్గంలో ప్రత్యేక ఆదరణ తెచ్చిందని చెబుతున్నారు. రాజకీయ నాయకత్వం ప్రజలకు దూరంగా ఉండకూడదని, ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాములు కావాలనే విధానంతో అర్ధ సుధాకర్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అనుచరులు పేర్కొంటున్నారు. అందుకే ప్రజలు, కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయనకు నిరంతర సంబంధాలు కొనసాగుతున్నాయని అంటున్నారు.

పార్టీ కార్యకర్తలకు అండగా.. ప్రజలకు భరోసాగా
పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పార్టీ కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న అర్ధ సుధాకర్ రెడ్డి, మరోవైపు ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. కార్యకర్త లకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను తెలుసుకోవడం, పార్టీ కార్యక్రమాల్లో అందరినీ భాగస్వాములను చేయడం ఆయన నాయకత్వ శైలిలో భాగంగా మారిందని పేర్కొంటున్నారు. వార్డు స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న అర్ధ సుధాకర్ రెడ్డి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. నాయకత్వం అంటే కేవలం పదవి కాదని, ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటమే నిజమైన నాయకత్వమని ఆయన వ్యవహారశైలి ద్వారా చాటుతున్నారని అంటున్నారు.

అనంతగిరిపల్లిలో ప్రత్యేక గుర్తింపు
వార్డ్ నంబర్ 10 అనంతగిరిపల్లిలో వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజలతో మమేకమవుతున్న అర్ధ సుధాకర్ రెడ్డి స్థానికంగా ప్రత్యేక గుర్తింపు పొందారు. వార్డులోని వివిధ ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పెద్ద సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఆర్ఆర్ హాస్పిటల్ ఆవరణలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: టీఆర్ఆర్ హాస్పిటల్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తోట రామారావు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో వైద్య రంగం చేస్తున్న కృషి అభినందనీయమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శీలంశెట్టి వీరభద్రం, డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్, డాక్టర్ ఆదిత్య వర్మ, డాక్టర్ సుందర్ కళ్యాణ్, డాక్టర్ నాగేశ్వరరావు, టీఆర్ఆర్ హాస్పిటల్ స్టాఫ్, సిబ్బంది, పారామెడికల్ బృందం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుతూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



మియాపూర్ నేటి శుభోదయ..
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ప్రగతి ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్ , బాలాజీనగర్‌లలో జెండాఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ యువత దేశభక్తి కలిగి భారత దేశ ఔనత్యాన్ని పెంచేలా ముందుకు తీసుకునిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ సభ్యులు అట్టేపల్లి పురుషోత్తం, సమ్మెట ప్రసాద్, నాగరాజ్ అడ్వకేట్, హనుమయ్య చౌదరి, చంద్రహాస్, విశాలాక్షి, వాణి, హారతి, చక్రవర్తి, ఖాజా, దయాకర్, సుమన్, వినీత్, రాములు, రాజేంద్ర ప్రసాద్, నాయుడు, శ్రీరాములు, ఎం.డి. ఓమర్ తదితరులు, బాలాజీ నగర్ కాలనీ సభ్యులు ఎ. సంపత్ కుమార్, జి. రాము యాదవ్, సత్యనారాయణ, వెంకటేష్, సుధీర్ కుమార్, పవన్, చంద్ర పాషా, దివ్యభారతి, రాజ్యలక్ష్మి, జి. రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏ ఆర్ పి టీమ్ సభ్యుల సౌజన్యం తో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు, అరేపాగ దేవేందర్, అజయ్ పటేల్, ప్రశాంత్ పటేల్, ప్రవీణ్ పటేల్, తాడికొండ ప్రదీప్, కదారి రాజు, కోటంగారి శ్రీను, ముద్దాపురం సాయి గౌడ్, శేఖర్ ముదిరాజ్, పల్లపు శ్రీను, మంచికలపాటి నరసింహా, కుంచాల తరుణ్, బోస్తు నవీన్, సంపంగి గణేష్, సంపంగి శివ, మహేష్ ముదిరాజ్, సంపంగి హనుమంతు, పవన్ చక్రవర్తి, సంగనమోని మధు, తన్నీరు శ్రీకాంత్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో మిన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు

**ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణమువ్వన్నెల రెపరెపలతో మురిసిన మండల కేంద్రం**



నేటిశుభోదయతలకొండపల్లి, ఆగస్టు 15:
తలకొండపల్లి మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించి, ఘనంగా వందనం సమర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యాలయాల వారీగా వేడుకల వివరాలు: మండల పరిషత్ కార్యాలయం (పూణా ఆఫీస్): స్థానిక సర్పంచ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (పూణా) ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రగతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తహసీల్దార్ కార్యాలయం (వీ=ా ఆఫీస్): తహసీల్దార్ (వీ=ా) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంచి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్: సబ్ ఇన్స్పెక్టర్ (ా×) ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించి, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రి, బ్యాంకులు, విద్యాసంస్థలు: స్థానిక ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రధానోపాధ్యాయులు (ఎవీ), ఆసుపత్రిలో వైద్యాధికారులు (డాక్టర్లు) జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ సిబ్బంది మరియు ప్రజలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఎంసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వికారాబాద్ 15 ఆగస్టు నేటి శుభోదయ
వికారాబాద్: వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లేశం, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతులు, మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ ప్రాంగణంలో జాతీయ సమైక్యతను చాటేలా వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం

**సిపిఐ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జితేందర్రెడ్డి మాట్లాడుతూ 80 ఏళ్ల స్వాతంత్ర ఫలాలు అతికొద్ది మందికి మాత్రమే అందాయని అట్టడుగు పేదల దరికి పథకాలు చేరకపోవడం దురదృష్టకరమన్నారు. 12 ఏళ్ల మోడీ పాలనలో ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందని, ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే ప్రయత్నం -జరుగుతుందన్నారు. ప్రశ్నించే తత్వం లేకుండా ప్రజాస్వామ్యం బతకదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యమని జితేందర్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, అజ్మీర రామ్మూర్తి, పలువురు జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కామంచికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ
80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శనివారం కామంచికల్ గ్రామపంచా యతీ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామ సర్పంచ్ బొప్పి ప్రభాకర్ రావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుని, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపుని చ్చారు. చదువు ద్వారానే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగన బోయిన సావిత్రి, వార్డ్ మెంబర్లు చిరంజీవి, రవికుమార్, లక్ష్మి, రాంబాబు,నీలమ్మ, పంచాయతీ కార్యదర్శి రమణి, గ్రామ పెద్దలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరణ

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గ్రామ ప్రజలు, యువకులు



భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జాతీయ జెండాను అత్యంత వైభవంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుమణి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. గ్రామంలో ప్రతి ఏటా ఇలాంటి జాతీయ పండుగలను ఐకమత్యంతో జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరికీ ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ గౌడ సంఘం ప్రతినిధులు,పెద్దలు,పెద్ద సంఖ్యలో యువకులు, పాఠశాల విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుని ఎన్నిక పై అభిప్రాయ సేకరణ

### బరిలో 11 మంది పేర్లు, విడి విడిగా అభిప్రాయాలు

### మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ వైపు మొగ్గు...!



ఖమ్మం, నేటి శుభోదయ
నేలకొండపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష పదవి కోసం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయం లో శనివారం అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. మండల అధ్యక్షుడు గోవిందరావు సమక్షంలో అభిప్రాయ సేకరణ ను ప్రారంభించారు. తొలుత పట్టణ అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉండే పేర్లు ఇవ్వాలని కోరటంతో పట్టణం కు చెందిన 11 మంది కాంగ్రెస్ నాయకులు తమ పేర్లు ను కమిటి కి అందించారు. వారిలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, కనమర్లపూడి రమేష్, లక్కం ఏడుకోండలు, కొడిరెక్క వినోద్, సుభాన్, లింగం శ్రీను, నాగిరెడ్డి, కె.సీతారాములు, మేకపోతులు సురేష్. కాశిబోయిన మల్లయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు లు పోటీ కి సిద్ధమని రంగంలో నిలిచారు. కాగా 11 మంది తో మండల కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా చర్చించారు. అధ్యక్ష పదవి కోసం ఒకరి పేరు ను సూచించాలని కోరారు.మెజార్టీ అభ్యర్థులు మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ పేరు ను సూచించినట్లు సమాచారం. అదే విధంగా పట్టణం కు చెందిన సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు దాదాపు వంద మందిని విడి విడి గా 11 మంది అభ్యర్థిత్వం పై అభిప్రాయం చెప్పాలని సూచించారు. ఈ మేరకు అత్యధికంగా రాయపూడి నవీన్ వైపు మొగ్గు చూపారు. మొత్తం మీద రాయపూడి నవీన్ పేరు ఏకగ్రీవంగా ప్రకటించే అవకాశం ఉంది.

## ఆగస్టు 17 నుంచి ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### ప్రజల సౌకర్యార్థం మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహణ

### మండలంలోని ప్రజలు తమ దరఖాస్తులను మండల స్థాయిలోనే అందజేయాలి



ఖమ్మం, నేటి శుభోదయ :::
ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి మండల స్థాయిలో కూడా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకట నలో తెలిపారు.మండలంలోని ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు.ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహిస్తున్నందున, తమ సమస్యలు, వినతులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బ్యాండ్ బాజాలతో అదరగొట్టిన మహిళా పోలీసులు

### మహిళా పోలీసుల ప్రతిభకు ప్రత్యేక వేదిక.. తెలంగాణలో తొలిసారిగా 'ఆల్ విమెన్ పోలీస్ బ్యాండ్'




నేరేడ్‌మెట్, మల్కాజిగిరి కమిషనరేట్,ఆగస్టు 15: పోలీసు శాఖలో మహిళా సిబ్బంది ప్రతిభకు మరింత గుర్తింపు లభించింది. తెలంగాణలోనే తొలిసారిగా మహిళా పోలీసులతో కూడిన ప్రత్యేక 'ఆల్ విమెన్ పోలీస్ బ్యాండ్'ను మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రారంభించారు. నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం పోలీసు కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ బ్యాండ్‌ను ప్రారంభించారు. అనంతరం మహిళా పోలీసులు ప్రదర్శించిన బ్యాండ్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.పోలీసు విధుల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న మహిళా సిబ్బందిలోని అంతర్లీన ప్రతిభను వెలికితీసి, వారికి ప్రత్యేక వేదిక కల్పించాలనే ఉద్దేశంతో ఈ బ్యాండ్‌ను ఏర్పాటు చేశారు. క్రమశిక్షణ, సమన్వయం, నైపుణ్యం, అంకితభావానికి ప్రతీకగా మహిళా పోలీసులు ప్రదర్శించిన బ్యాండ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోలీసు శాఖలో మహిళలు శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఇతర విభాగాల్లోనూ తమ ప్రతిభను చాటుతున్నారనడానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.విశిష్ట సేవలకు పోలీసు పతకాలుఇదే కార్యక్రమంలో 2026 సంవత్సరానికి పోలీసు పతకాలు అందుకున్న సిబ్బందిని ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో విశిష్ట సేవలు, అంకితభావం కనబరిచిన పోలీసు సిబ్బందిని కమిషనర్ బి. సుమతి అభినందించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు ప్రశంసనీయమన్నారు.మహిళా పోలీసుల ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు వారి సేవా స్ఫూర్తికి మరింత బలం చేకూర్చేలా ఆల్ విమెన్ పోలీస్ బ్యాండ్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణ పోలీసు శాఖలో మహిళా సాధికారతకు ఈ కార్యక్రమం మరో ముందడుగుగా నిలిచింది.

# విద్య ద్వారానే సామాజిక వికాసం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

### క్యాలెండర్ ప్రకారమే నిర్మాణాలు పూర్తి కావాలి

### బోనకల్ యంగ్ ఇండియా స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





ఖమ్మం, నేటి శుభోదయ :::
విద్య ద్వారానే సామాజిక వికాసం సాధ్యం అవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలన్నారు. అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజం నిర్మాణ అవుతుందన్నారు. శనివారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు, అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని, పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న తరగతి గదులను, హాస్టల్ సముదాయాలను, సైన్స్, కంప్యూటర్స్ ఇతర ల్యాబ్ భవనాలను డిప్యూటీ సీఎం పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. జూనియర్ హాస్టల్స్ విభాగానికి సంబంధించి నాలుగు నిర్మించాల్సి ఉండగా ఇప్పటికే మూడు పూర్తయ్యాయని అధికారులు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఇతర నిర్మాణాలను కూడా కేలండర్ ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరూ ఒకేచోట చదువుకోవాలని లక్ష్యంతోనే ఈ పాఠశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒకే చోట విద్యను అభ్యసిస్తే వసుదైక కుటుంబ భావన అందరిలోనూ ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఈ బుగ్గయ్య, ఆర్ అండ్ ఎస్ ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ డివిజన్ పరిధిలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్. వెంకటేష్.



రాజేంద్రనగర్,ఆగస్టు 15 (నేటి శుభోదయ):80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి కాటేదాన్ డివిజన్లో పలు కాలనీలలో కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలోని ప్రజలకు విద్యార్థినీ విద్యార్థులకు వెంకటేష్ స్వీట్లు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని,వారి త్యాగాలు,దేశ ప్రజల సంఘటిత పోరాట ఫలితాంగానే స్వాతంత్రం సిద్ధించందని తెలిపారు. ఆ మహానుబావుల త్యాగాలను మననం చేసుకొని వారి ఆశలు,ఆశయాలకు అనుగుణంగా భారత దేశ అభివ్రుది పదంలో భాగస్వాములు కావాలని వేంకటేష్ పిలుపునిచ్చారు. దేశంలో కుల,మత,ప్రాంత బేధాలు ఉండవద్దని, దేశ ప్రజలందరికీ సమాన హక్కులు,అవకాశాలు ఉండాలని అసమానతలు లేని సమాజం నిర్మాణం కావాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని మనకు అందించారాని పేర్కొన్నారు. పటిష్టమైన రాజ్యాంగం ఉన్నందువల్లనే భారత దేశం సమైక్యంగా సమగ్రంగా భిన్నత్వంలో ఏకత్వాంగా పురోగమిస్తుందని తెలిపారు.రాజ్యాంగం మనకు హక్కులు కల్పించింది రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని అన్నారు.ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలు వారి స్వార్థం కోసం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని,ఆ కుట్రలను ప్రతీ ఒక్క దేశ పౌరుడు తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు.లౌకిక దేశమైన భారత దేశాన్ని మతతత్వ దేశంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశ అభివృద్ధిని పక్కన పెట్టి దేవుని పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కుల, మత, ప్రాంతాలను మర్చిపోయి అందరం కలిసి బ్రతుకుతున్న దేశంలో రాజ్యాంగానికి తూట్లు పొడిచి వ్యవస్థను నాశనం చేయవద్దని పాలకవర్గాలు, రాజకీయ పార్టీలను వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ కార్మిక విభాగం అధ్యక్షులు ఉప్పల్ శ్రీను,అశోక్ కుమార్,సింహాద్రి,సునీల్,రామకృష్ణ గురు స్వామి,రామస్వామి,కార్తీక్, బొంబాయి రవి,శంక రాజ్ కుమార్,శ్రీశైలం,శేఖర్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొల్లి వెంకటరాజుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,( నేటి శుభోదయ),విధి నిర్వహణలో నిబద్ధత, అంకితభావం కనబరుస్తూ ప్రజలకు సేవలందిస్తున్న బొల్లి వెంకటరాజుకు జిల్లా స్థాయి 'ఉత్తమ ఉద్యోగి' అవార్డు లభించింది. వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఎన్ పి డి సి ఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల సేవలు సమాజ అభివృద్ధిలో కీలకమన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, ప్రజల పట్ల సేవాభావం, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి చూపిన చొరవకు గుర్తింపుగా వెంకటరాజుకు ఈ పురస్కారం అందజేసినట్లు తెలిపారు. అవార్డు అందుకున్న వెంకటరాజును తోటి ఉద్యోగులు, సిబ్బంది, ఉన్నతాధికారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందించారు. ఆయన అంకితభావానికి, నిరంతర శ్రమకు ఈ పురస్కారం దక్కిన గౌరవమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.

## అలియాబాద్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



మేడ్చెల్ మల్కాజ్గిరి, (అలియాబాద్), ఆగస్టు 15: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అలియా బాద్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. జాతీయ జెండా రెపరెపలాడుతుండగా, జాతీయ గీతంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సేవకు అంకితమవ్వాలనే సందేశాన్ని కార్యక్రమం చాటిచెప్పింది.వేడుకల్లో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, పట్టణ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఘనంగా ముగిశాయి.

## గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుదల ప్రభుత్వ ప్రాధాన్యత : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

### రవాణా మెరుగుదలతో అభివృద్ధికి ఊతం

### బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్లతో పలు పనులకు డిప్యూటీ సీఎం శంఖుస్థాపన



ఖమ్మం, నేటి శుభోదయ :::
గ్రామీణ రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శనివారం పలు కీలక అభివృద్ధి పనులకు వేడుకగా శంఖుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ముఖ్యమైన అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు.బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామం నుండి దబ్బాకుపల్లి గ్రామం వరకు రూ. 4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ లింక్ రోడ్డు పనులకు, చొప్పకట్లపాలెం ఎస్సీ కాలనీలో రూ. 1.06 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రహదారుల (ఇంటర్నల్ సీసీ రోడ్లు) నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. అనంతరం రామాపురం గ్రామం నుండి పాతర్లపాడు వరకు రూ. 2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతో గ్రామాలకు మెరుగైన రవాణా వసతులు అందుబాటులోకి వస్తుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620